## క్లుప్తంగా

### మొహర్రం సందడి



గాండ్లవారిపల్లిలో కొలువుదీరిన పీర్లు

ముదిగుబ్బ: మండల పరిధిలోని గాండ్లవారిపల్లిలో శుక్రవారం మొహర్రం వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పీర్ల చావిడిలో పీర్లను ప్రత్యేకంగా అలంకరించి చక్కెర చదివింపులు చేశారు. యువకులు అలావ్ ఆడుతూ సందడి చేశారు.

### అరుణాచలానికి స్పెషల్ బస్సు

కదిరి అర్బన్: కదిరి డిపో నుంచి ఈనెల 31న అరుణాచలం గిరిప్రదక్షిణకు స్పెషల్ బస్సు ఏర్పాటు చేసినట్లు డీఎం మైనుద్దీన్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పెద్దలకు రూ.860 చార్జీ ఉంటుందని తెలిపారు. 30 మంది భక్తులు ఉంటే వారి ఊరికే స్పెషల్ బస్సు పంపిస్తామని తెలిపారు. ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం ఉందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9052537054 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

### ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బొలెరో



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాబా

కదిరి అర్బన్: మండల పరిధిలోని మొటుకుపల్లి సమీపంలో శుక్రవారం కదిరి–మదనపల్లి జాతీయ రహదారిపై ద్విచక్రవాహనాన్ని బొలెరో ఢీకొట్టింది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంలో వెళ్తున్న బాబా అనే వ్యక్తి ఎడమ కాలు నుజ్జునుజ్జయింది. స్థానికులు అతడ్ని చికిత్స కదిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. బాబా స్వగ్రామం నల్లచెరువు మండలం కొత్తపల్లి. సొంత పనిమీద కదిరికి వచ్చాడు. తిరుగు ప్రయాణంలో స్వగ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

### ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నీ ప్రారంభం



టాస్ ఎగురవేస్తున్న ఉపాధ్యాయులు

కదిరి అర్బన్: స్థానిక ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మున్సిపాల్టీ టీచర్స్, స్విమ్స్ ఆసుపత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో కదిరి డివిజన్ పరిధిలోని 10 మండలాల ఉపాధ్యాయులకు ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నీ ప్రారంభించారు. తొలిరోజు అమడగూరు జట్టుపై కదిరి మున్సిపాల్టీ జట్టు విజయం సాధించింది. రెండో మ్యాచ్‌లో కదిరి రూరల్ జట్టుపై గాండ్లపెంట జట్టు విజయం సాధించింది. కార్యక్రమంలో ఎంఈఓలు చిన్నిక్రిష్ణ, ఓబుల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నాగరాజు, మైనుద్దీన్, ఉపాధ్యాయులు రవినాయక్, శంకర్‌నాయక్, లస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

### 1న సర్వసభ్య సమావేశం

చెన్నేకొత్తపల్లి: ఆగస్టు 1న స్థానిక ఎంపీడీఓ సమావేశ భవనంలో నిర్వహించనున్న మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో హాజరు కావాలని ఎంపీడీఓ గంగావతి తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరుకావాలన్నారు.

### రూ.10 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం



సిమెంటు రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

గాండ్లపెంట: మండల పరిధిలోని తుమ్మలబైలుతండా పంచాయతీ పరిధిలోని గరుగుతండాకు రూ.10 లక్షల అంచనాతో సిమెంటు రోడ్డు నిర్మాణాన్ని శుక్రవారం సర్పంచ్ బుక్యా రవీంద్రా నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. సీసీ రోడ్డు మంజూరు చేయించాలని ఇటీవల ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డిని కోరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే చొరవతో తుమ్మలబైలు గ్రామం నుంచి గరుగుతండా వరకు 202 మీటర్లు సిమెంటు రోడ్డును ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తుమ్మలబైలు పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ రాజన్న, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### అయ్యప్ప స్వామికి పూజలు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని చెరువుకట్ట వద్ద ఉన్న అయ్యప్ప స్వామి భజన మందిరంలో శుక్రవారం అయ్యప్ప స్వామికి మాలధారులు ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు అయ్యప్ప స్వామి చిత్రపటాన్ని వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యేలు డా.పీవీ సిద్దారెడ్డి, శ్రీధర్‌రెడ్డి



మహిళకు పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి



పథకాల కరపత్రాలను అందజేసిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

కదిరి అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పట్నం సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముప్పై సంవత్సరాల్లో జరగని అభివృద్ధి నాలుగేళ్లలోనే జరిగిందన్నారు. గత పాలకుల హయాంలో కేవలం కాగితాల్లో మాత్రమే అభివృద్ధి కనిపించేదన్నారు. ప్రస్తుతం ఏ మారుమూల గ్రామానికి వెళ్లినా అభివృద్ధి కనబడుతోందన్నారు. ప్రతి గ్రామంలో పక్కాగా ప్రభుత్వ భవనాలు నిర్మించామని పేర్కొన్నారు. సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. సచివాలయ సిబ్బందికి సేవ చేసే అవకాశం కల్పించారని చెప్పారు. అంతకు ముందు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభమై 200 రోజులు పూర్తి అవుతున్న సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న చిన్న చిన్న సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్ రెడ్డి, సర్పంచ్ చలపతి నాయక్, మండల కన్వీనర్ ప్రకాష్, అగ్రి అడ్వైజరీ బోర్డు జిల్లా మెంబర్ సుదీర్ రెడ్డి, టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ, నాయకులు లింగాల మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్, పట్నం మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, వైస్ ఎంపీపీ ఆనంద్‌నాయక్ పాల్గొన్నారు.

**పేదల ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి**

ప్రశాంతి నిలయం: పేదల సంక్షేమమే పరమావధిగా పని చేస్తున్న వైఎస్సార్‌సీపీని 2024లో మరోమారు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 12, 14 వార్డుల్లో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అక్కడే ఉన్న ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో చంద్రబాబు 500 అబద్ధపు హామీలతో ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. అయితే సీఎం జగన్.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేర్చారని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను నెరవేర్చిన ఏకైక నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. 2024 ఎన్నికలలో ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబులపతి, వైస్ చైర్మెన్లు మరుట్ల శ్రీలక్ష్మి, మాతంగి తిప్పన్న, పుడా చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, హౌసింగ్ ఏఈ ప్రవల్లిక, పార్టీ టౌన్ కన్వీనర్ రంగారెడ్డి, కౌన్సిలర్లు సాయిగీత, సాయిలీల, చెరువు భాస్కర్‌రెడ్డి, పవన్‌కుమార్ రెడ్డి, మాజీ నెడ్‌క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, మెప్మా అధ్యక్షురాలు సాయిలీల, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు నాగిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, ఓబులరెడ్డి, రాజీవ్, రమేష్, రంగా రామాంజినేయులు, కవిత, భారతి, మారెప్ప, బీరే నారాయణ, శ్రీరాములు, గంగాద్రి, కేశప్ప, ఆంజనేయులు, సుబ్రహ్మణ్యం, లింగాల భాస్కర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, మున్సిపల్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

### ఉత్తరప్రదేశ్ వాసికి గాయాలు

ధర్మవరం అర్బన్: ట్రాక్టర్ నుంచి ప్రమాదవశాత్తూ జారిపడటంతో ఉత్తరప్రదేశ్ వాసికి తీవ్రగాయాలైన సంఘటన పట్టణంలోని పోతుకుంట ఫ్లైఓవర్ బ్రిడ్జిపై శుక్రవారం సాయంత్రం జరిగింది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాలు.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆనంద్ కనగానపల్లి మండలం మామిళ్లపల్లిలో నివసిస్తూ పైనాపిల్ అమ్ముతూ జీవిస్తున్నాడు. శుక్రవారం పని నిమిత్తం మామిళ్లపల్లి నుంచి ధర్మవరానికి ట్రాక్టర్‌లో బయలుదేరాడు. పోతుకుంట రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద జారిపడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలి

ధర్మవరం: మోదీ దుష్పరిపాలన నుంచి రైతులు, శ్రామికులను కాపాడాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటమయ్య, జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న, ప్రధాన కార్యదర్శి జేవీ రమణ తెలిపారు. పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పోస్టర్లను విడుదల చేశారు. రైతాంగానికి హాని కలిగించే మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలన్నారు. రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయాలని కోరారు. ఈనెల 30వ తేదీన జరిగే సంయుక్త రాష్ట్ర సదస్సులో రైతులు పాల్గొనాలన్నారు. నాయకులు మారుతి, ముత్యాలప్ప, పోతలయ్య పాల్గొన్నారు.

# ఓడీసీ మండలంలో టీడీపీకి ఎదురుదెబ్బ

- వైఎస్సార్‌సీపీలో చేరిన 100 కుటుంబాలు
- కండువాలు వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



జగరాజుపల్లిలో టీడీపీ నాయకులను పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన ఇనగలూరు పంచాయతీ వాసులు

పుట్టపర్తి అర్బన్: ఓడీచెరువు మండలంలో టీడీపీకి ఎదురుదెబ్బ తగిలింది. ఎంతో కాలంగా పార్టీ గెలుపులో కీలకపాత్ర వహిస్తున్న ఇనగలూరు, గొల్లపల్లి, గాజుకుంటపల్లి గ్రామాలకు చెందిన వంద కుటుంబాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే చేస్తున్న మంచి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. శ్రీధర్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తామన్నారు. టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో మహబూబ్‌బాషా, వజీర్‌సాహెబ్, మౌలాసాహెబ్, హైదర్‌వలి, రహంతుల్లా, హిదయాతుల్లా, ఎస్.మౌలాసాహెబ్, ఎస్.మహబూబ్‌బాష, ముంటిమడుగు రమేష్, కలిమిశెట్టి వెంకటరమణ, భాస్కర్, రంగయ్య, ఈశ్వర్, మహేశ్వర్‌రెడ్డి, బాబాఫకృద్దీన్, చలపతినాయుడు, గంగినాయుడు, అక్కులప్ప, నారాయణస్వామి, బాలాజీ నాయక్, వెంకటేష్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ రాజునాయుడు, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, అగ్రీ బోర్డు చైర్మన్ లక్ష్మీరెడ్డి, పార్టీ ఓడీసీ పరిశీలకులు పీవీ భాస్కర్‌రెడ్డి, నాయకులు వెంకటరెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

**25 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక**

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలం జగరాజుపల్లిలో దశాబ్దాలుగా టీడీపీలో ఉన్నా పట్టించుకునే నాథుడే లేకపోవడంతో పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిపై నమ్మకంతో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో సుమారు 25 కుటుంబాలు చేరినట్లు చెప్పారు. వందేళ్ల నుంచి పరిష్కారం కాని రోడ్డు సమస్యను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే శ్రీధర్‌రెడ్డి పరిష్కరించారన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నాయకులు చిరంజీవి, కొండమ్మ, మల్లెకొండ వరలక్ష్మి, మల్లికార్జున, గంగరత్న, చిన్న నారాయణప్ప, నాగలక్ష్మమ్మ, మల్లి, జయమ్మ, లింగప్ప, రామప్ప, మల్లెకొండ జయమ్మ, వెంకటేష్, సునిత, వెంకటలక్ష్మమ్మ, రామచంద్ర, రామాంజనమ్మ, లక్ష్మీనారాయణప్ప, లక్ష్మీదేవి, రాము, సుకన్య, అక్కమ్మ, శంకర, నారాయణప్ప, శివ,నవీన్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో అగ్రీ బోర్డు చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, నాయకులు చింతా రమణారెడ్డి, సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ మేలు మరువలేం



ఎమ్మెల్యే సిద్దారెడ్డిని సన్మానిస్తున్న నేతన్నలు

కదిరి టౌన్: సీఎం జగన్ మేలు మరువలేమని నేతన్నలు కొనియాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతన్నలు కష్టాలు చూసి వైఎస్సార్ నేతన్న నేస్తం నగదు జమ చేయడంతో హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు బండారు మురళి, వెల్ఫేర్ అసిస్టెంట్ హిమగిరి పాల్గొన్నారు.

నల్లచెరువు: పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చి తిరిగి తమ జీవితాలను నిలబెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు రుణపడి ఉంటామని స్వచ్ఛ భారత్ మండల రిసోర్స్ కో–ఆర్డినేటర్లు అన్నారు. శుక్రవారం వివిధ మండలాల రిసోర్స్ కో–ఆర్డినేటర్లు ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో సాక్షర భారత్ మండల కో–ఆర్డినేటర్లుగా పని చేసిన తమకు తిరిగి ఆర్‌డబ్ల్యూఎస్ స్వచ్ఛభారత్ మిషన్ ఫేస్–2లో స్వచ్ఛ భారత్ మండల రిసోర్స్ కో–ఆర్డినేటర్లుగా అవకాశం కల్పించారన్నారు.

# ఆస్పత్రి అభివృద్ధికి సహకారం అందిస్తాం



మాట్లాడుతున్న ఎంపీపీ బగ్గిరి త్రివేణి

బత్తలపల్లి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని ఎంపీపీ బగ్గిరి త్రివేణి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. మండల ప్రజలకు అందుబాటులో ఉండేలా మరో ఆరోగ్య కేంద్రం తీసుకొచ్చేందుకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కృషి చేస్తున్నారన్నారు. వైద్యాధికారిణి తేజశ్రీ మాట్లాడుతూ.. ఇన్వర్టర్ కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో ఓపీ, ఐపీ రోగులుకు అందించే సౌకర్యాలను వివరించారు. ఆసుపత్రి ఆవరణలో బోరుకు మరమ్మత్తులు, వివిధ వ్యర్థాల తరలింపుపై వివరించారు. జిల్లా కేంద్రం నుంచి మందులు, ఆసుపత్రి సామాగ్రి తరలింపునకు అయ్యే రవాణా ఖర్చులపై చర్చించారు.సమావేశంలో తహసీల్దార్ యుగేశ్వరిదేవి, ఎంపీడీఓ సౌజన్యకుమారి, వైద్యాధికారి గంగిరెడ్డి, సర్పంచ్ అక్కిం కాశమ్మ, ఆరోగ్య కేంద్రం సహాయకుడు వేణుగోపాల్, సిబ్బంది తదితరులు

# ఓటరు జాబితా సవరణకు సహకరించాలి



ధర్మవరం అర్బన్: ఓటర్ల సర్వేలో వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీఓ తిప్పేనాయక్

అమడగూరు: వచ్చే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సవరిస్తున్న ఓటరు జాబితాకు అఖిల పక్ష పార్టీ నాయకులు సహకరించాలని తహసీల్దార్ వెంకటరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. ఇప్పటికే బీఎల్‌ఓల ద్వారా అన్ని బూతుల పరిధిలో ఓటరు జాబితాను సరి చేస్తున్నామన్నారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులున్నా ఆగస్టు 21వ తేదీ లోగా సరి చేసుకోవచ్చన్నారు. అలాగే మరణించిన వారి పేర్లను జాబితాలో తప్పించాలన్నారు. అదేవిధంగా కొత్త ఓటర్లకు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. మీ పోలింగ్ కేంద్రాల వద్దకు సర్వే నిమిత్తం వచ్చే బీఎల్‌ఓలకు సహకరించాలన్నారు. పక్కా ఓటరు జాబితా రూపొందించేందుకు కృషి చేయాలన్నారు.

ధర్మవరం అర్బన్: ప్రతి ఒక్కరూ ఓటరు గుర్తింపు కార్డు కలిగి ఉండాలని ఆర్డీఓ తిప్పేనాయక్ తెలిపారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు సర్వేపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ వరకు నియోజకవర్గంలో ఓటర్ సర్వే ప్రగతి వివరాలను వివరించారు. నియోజకవర్గంలో మొత్తం 2,30,796 ఓట్లు ఉన్నాయని ఇప్పటి వరకు సర్వేలో 12,969 ఓట్లను సర్వే చేశామని తెలిపారు. నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల్లో నూతన ఓటర్లు 291, తొలగింపులు 26, మార్పులు, చేర్పులు 243 ఉన్నాయన్నారు. ఎన్నికల ఉప తహసీల్దార్ అనిల్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ధర్మవరం అర్బన్: ఓటరు సర్వేను పారదర్శకంగా కొనసాగించాలని ఆర్డీఓ తిప్పేనాయక్ తెలిపారు. పట్టణంలో నిర్వహిస్తున్న ఓటర్ల సర్వేను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బీఎల్‌ఓ, బీఎల్‌ఏలతో కలసి ఇంటింటా తిరుగుతూ ఓటరు సర్వేను పర్యవేక్షించారు. ఓటర్ల జాబితా ప్రకారం ఇంటి నంబర్‌తో సహా కరెక్టుగా ఉందా? లేదా తదితర వివరాలు పరిశీలించారు.

చెన్నేకొత్తపల్లి: ఓటరు జాబితా పరిశీలన పారదర్శకంగా సాగుతోందని రాప్తాడు నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి నరసింహారెడ్డి తెలిపారు. శుక్రవారం రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల బీఎల్‌ఓలతో ఆయన స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనంలో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఎల్‌ఓలు ప్రతి ఇంటినీ తిరిగి ఓటర్ల వివరాలు నమోదు చేయాలన్నారు. ఓటర్లు స్థానికంగా ఉన్నారా? వేరే ప్రాంతానికి మారారా? ఎవరైనా మృతి చెందారా వివరాలు తెలుసుకోవాలన్నారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. బీఎల్‌ఓలు నమోదు చేసే వివరాలను రాజకీయ పార్టీల నాయకులకు తెలియజేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షాబుద్దీన్ పాల్గొన్నారు.

### త్వరలో వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నీ

కదిరి అర్బన్: త్వరలో నిర్వహించే వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు జట్లు పేర్లను నమెదు చేయించుకోవాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డా.బత్తల హరిప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి మండలంలో టోర్నీ నిర్వహించి కదిరి పట్టణంలో సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తామన్నారు. ఆసక్తి జట్లు ఈనెల 30వ తేదీ లోపు కార్యాలయంలో పేర్లను నమెదు చేసుకోవాలన్నారు. మరన్ని వివరాలకు 9490435913 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

### మాంగళ్య షాపింగ్ మాల్‌ను అడ్డుకుంటాం

ధర్మవరం: మాంగళ్య షాపింగ్ మాల్‌ను ధర్మవరంలో ఏర్పాటు చేయాలని చూస్తే అడ్డుకుంటామని ధర్మవరం పట్టు వ్యాపారస్తుల సంఘం నాయకులు హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని శమీనారాయణస్వామి ఆలయంలో సమావేశాన్ని నిర్వహించారు. పట్టు వ్యాపారస్తుల సంఘం నాయకులు కలవల రామ్‌కుమార్, కలవల మురళి, ఖలీల్, పోలా ప్రభాకర్, గిర్రాజురవి, ఉడుముల రామచంద్ర మాట్లాడారు. మాంగళ్య షాపింగ్‌మాల్ వారు ఇప్పటికే కొన్ని నగరాల్లో బ్రాంచ్‌లు ఏర్పాటు చేశారన్నారు. ధర్మవరంలో అడుగుపెడితే వ్యాపారుల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందన్నారు. ధర్మవరంలో వ్యాపారస్తులను కాపాడుకుంటూ వారికి భద్రత కల్పిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో వ్యాపారస్తుల సంఘం సభ్యులు దత్తశివ, పోలా వెంకటరమణ, చింతా బాలకృష్ణ, పుల్లయ్య, ఖాజాహుసేన్, చలపతి, శ్రీరాములు, కాచర్ల అంజి పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు



కుర్లపల్లితండాలో ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

తనకల్లు: మండలంలోని 14 గ్రామ సచివాలయాల్లో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం శుక్రవారం ముగిసింది. స్థానిక తనకల్లు–2 సచివాలయ పరిధిలోని గుంజువారిపల్లిలో 220 మంది లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ సూర్యనారాయణ, ఎంపీడీఓ పూల నరసింహులు, తహసీల్దార్ శోభ సువర్ణమ్మ, ఈఓఆర్డీ ఆనందయ్య పాల్గొన్నారు.

ముదిగుబ్బ: మండల పరిధిలోని రామస్వామి తండాలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచితంగా ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నరసింహమూర్తి, తహసీల్దార్ నాగేంద్ర, సచివాలయ కన్వీనర్ భాస్కర్, సర్పంచులు నాగభూషణ, మెనిబాయి, నాయకులు సేవేనాయక్ తదితరులు పాల్గొన్నారు.

కనగానపల్లి: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అధికారులు ప్రజల వద్దకే వచ్చి ప్రభుత్వ సేవలు అందిస్తున్నట్లు ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ తెలిపారు. శుక్రవారం మండలంలోని కుర్లపల్లితండాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ, వైస్ ఎంపీపీ నరసింహారెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: మండలంలోని ముష్టికోవెలలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవిందరెడ్డి మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వం వలంటీర్లు, సచివాలయ ఉద్యోగుల ద్వారా పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు. తహసీల్దార్ షాబుద్దీన్, ఎంపీడీఓ గంగావతి, డిప్యూటీ తహసీల్దార్ అనురాధ, ఈఓఆర్డీ అశోక్‌నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఉషారాణి, సర్పంచ్ రామలక్ష్మమ్మ పాల్గొన్నారు.

### పరిసరాల శుభ్రతతో రోగాలు దూరం

తాడిమర్రి: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే రోగాలు దరి చేరవని సీహెచ్ఓ హేమలతా దేవి గ్రామస్తులకు సూచించారు. మండలంలోని తాడిమర్రి, పెద్దకోట్ల, చిల్లకొండయ్యపల్లి, కునుకుంట్ల, నార్శింపల్లి, ఎం.అగ్రహారం, పిన్నదరి, దాడితోట తదితర గ్రామాల్లో శుక్రవారం డ్రైడే–ఫ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వైద్య సిబ్బందితో కలసి ఇంటింటికి తిరిగారు. నీటి తొట్టెలు, పాతటైర్లు, చిప్పలు తదితర వాటిల్లో ఉన్న నీటిని పారబోయించారు. అనంతరం పలు వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. దోమలు ప్రబలకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

# పర్యావరణ పరిరక్షణతోనే మనుగడ



పుట్టపర్తి టౌన్: ఆర్టీసీ డిపోలో మొక్క నాటుతున్న డీపీటీఓ మధుసూదన్



బుక్కపట్నం వద్ద కూలీలతో కలసి మొక్కలు నాటుతున్న ఫారెస్ట్ అధికారులు



చెన్నేకొత్తపల్లి: సిబ్బందితో కలసి మొక్కలు నాటుతున్న డీఆర్‌డీఏ పీడీ నరసింహా రెడ్డి

ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల్లో శుక్రవారం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎంపీపీలు, ఎంపీడీఓ, తహసీల్దార్లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. పుట్టపర్తి డిపోలో డీపీటీఓ మధుసూధన్ మొక్కలు నాటి, నీరు పోశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, సంరక్షించాలని సూచించారు. బుక్కపట్నం మండలంలోని సిద్ధరాంపురం వద్ద ఉన్న వెటర్నరీ రీసెర్చ్ స్టేషన్ ఆవరణలో సుమారు 100 మొక్కలు నాటారు. సైంటిస్టు శ్రీనివాసనాయక్, ఫారెస్ట్ అధికారి డాక్టర్ దామోదర్‌రెడ్డి, రవిప్రసాద్ పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని డీఆర్‌డీఏ పీడీ నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం చెన్నేకొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఆయన అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. – సాక్షి నెట్‌వర్క్:

### రేపు నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రశాంతి నిలయం: సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు పుట్టపర్తిలోని ఆర్‌వీ జానకిరామయ్య కల్యాణ మండపంలో ఈనెల 30న సమావేశం నిర్వహించనున్నారు. 60 సంవత్సరాల వయస్సు పై బడిన స్త్రీ, పురుషులు సమావేశానికి హాజరు కావాలని సంఘం తాత్కాలిక అధ్యక్షుడు శివరామిరెడ్డి శుక్రఓవారం తెలిపారు.

### సినారేకు చిత్రాంజలి



డా. సినారే చిత్రాన్ని వాటర్ కలర్స్‌తో గీసిన ఉపాధ్యాయుడు శ్రీరాములు

రామగిరి: సాహితీవేత్త, సినీగేయరచయిత, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డాక్టర్ సినారే ( సి.నారాయణరెడ్డి) చిత్రాన్ని డ్రాయింగ్ ఉపాధ్యాయుడు శ్రీరాములు వాటర్ కలర్స్‌తో శుక్రవారం అద్భుతంగా గీశారు. శనివారం (జూలై 29న)సినారే జయంతిని పురస్కరించుకొని పేరూరు డ్యాంలోని ఏపీఆర్ఎస్ డ్రాయింగ్ టీచర్ శ్రీరాములు వాటర్ కలర్స్‌తో చిత్రాన్ని గీశారు. డ్రాయింగ్ ఉపాధ్యాయుడు మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి సినారే చేసిన సేవలు ఎనలేనివన్నారు.